# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రామడుగు:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం సంధర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ ఆద్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి వెలిచాల గ్రామంలో స్పందన వృద్దాశ్రమంలో వృద్దులకు అన్నదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, మాజీ సర్పంచ్ కోల రమేష్, నాయకులు తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 06 జూన్, 2025 | పేజీలు :08


## మార్పు మన నుంచే
# ప్రారంభం కావాలి



కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** సమాజంలో మనం ఆశిస్తున్న మార్పు మన నుంచే ప్రారంభం కావాలని, మనం ముందు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన తల్లి పేరిట మొక్కలు నాటాలని తద్వారా ఉష్ణోగ్రతను తగ్గించుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కార్యాలయ ఆవరణలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మనం వినియోగించిన ప్లాస్టిక్ చెత్త సెగ్రిగేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఇంటి వద్ద కూడా ప్లాస్టిక్ వాడకం నివారించాలని, చెత్తను సెగ్రిగేట్ చేయాలని, ప్రజలలో మనం ఆశిస్తున్న మార్పు మనం ప్రారంభం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణలో ప్లాస్టిక్ ఏరి వేత కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి శివయ్య, అటవీ శాఖ సిబ్బంది,జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కంప్యూటర్
# పరిజ్ఞానం పెంచుకోవాలి




ఫోన్‌కు దూరంగా పుస్తకాలకు దగ్గర ఉండాలి

చదువు, క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థానాలకు..

కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఆధునిక కాలంలో కంప్యూటర్ వినియోగం అత్యవసరమైందని, విధ్యార్థులు కంప్యూటర్‌పై పట్టు పెంచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్‌లోని చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థులకు బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, ఫోటోషాప్‌పై నిర్వహించిన సమ్మర్ క్యాంపు శిక్షణ తరగతులు ముగిశాయి. గురువారం శిక్షణ పొందిన విధ్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఫోన్‌కు దూరం ఉండి పుస్తకాలకు దగ్గర ఉండాలని విధ్యార్థులకు సూచించారు. చదువు, క్రమశిక్షణను నమ్ముకుంటే ఉన్నత స్థానాలకు ఎదుగుతామని, దీంతో సమాజంలో గౌరవం వస్తుందన్నారు. ప్రతి రోజు కంప్యూటర్‌పై ప్రాక్టీస్ చేయాలన్నారు. హోంవర్క్‌గా ఒక పేజీ టైప్ చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. త్వరలో ప్రభుత్వ కళాశాలల్లో చదివే ఇంటర్ విధ్యార్థులకు కంప్యూటర్‌పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం విధ్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా నియంత్రణ అధికారి అశోక్ రెడ్డి, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ వెంకట రాంబాబు, ప్రోగ్రాం ట్రైనర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను
# ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని పలు విత్తనాలు, ఎరువుల విక్రయ దుకాణాలను గురువారం వేములవాడ పట్టణంలోని పలు విత్తనాలు, ఎరువుల విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించి అధిక దిగుబడులకు తోడ్పడాలని అక్రమ మార్గంలో సంపాదించాలని నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రికార్డులను పరిశీలించినప్పుడు స్టాక్ రిజిస్టర్ లో క్రయ విక్రయాలను నమోదు చేయాలని సూచించారు.

# సమస్త కోటి ప్రాణులకు మొక్కలే జీవనాధారం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సమస్త కోటి ప్రాణవానికి మొక్కలే జీవనాధారం అని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వన మహోత్సవం ర్యాలీ లో ప్లాకార్స్ ద్వారా నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా బస్టాండ్ పెద్ద చెరువు కట్ట నుండి ర్యాలీ కొనసాగింది. అనంతరం స్థానిక బస్టాండ్, చెరువు కట్ట వద్ద 200 ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ విధిగా తమ గృహాల కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని చెట్ల ద్వారా ప్రాణవాయువు లభిస్తుందని వాతావరణం లో చక్కటి మార్పులు సైతం ఏర్పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీ మొద్దీన్,మెప్మా కోఆర్డినేటర్ స్వరూప, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** తమతో పాటు కలిసి చదువుకున్న బాల్యస్నేహితుడి కుటుంబసభ్యులకు 19992000 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు రూ.25,000 వేల సాయం అందజేశారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన సముద్రాల రమేష్ ఇదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. సముద్రాల రమేష్ కొన్నేళ్ల క్రితం మృతిచెందాడు.

అతడి కూతురు సాయి ప్రియ వివాహం గురువారం జరిపించగా పూర్వ విద్యార్థులు రూ.25,000వేల సాయం సముద్రాల రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమతో పాటు చదివిన స్నేహితులకు ఏ ఇబ్బందులు వచ్చినా తాము ఆదుకుంటామని తెలిపారు. గతంలో తోటి మిత్రులకు చాలమందికి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:**పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు కోసం మొక్కలను నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. అనంతరం న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులుతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈద్గా ప్రార్థన స్థలాన్ని పరిశీలన

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ఈనెల 7వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా చందపల్లి రోడ్ లో గల ఈద్గా ప్రార్థన స్థలం వద్ద శానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఈద్గా వద్ద శానిటేషన్, షామియన,త్రాగునీరు ఇతరత్రా అన్ని ఏర్పాట్లు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలు మతసామరస్యంతో చక్కటి వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ముస్లిం సోదరి సోదరమణులకు ముందస్తుగా బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా CDMA (కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ) మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు (అమృత్ మిత్ర మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా) ఈరోజు 1వ వార్డ్ బంధంపల్లి చెరువు వద్ద మరియు మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం అనుగుణంగా ప్రతిఒక్కరు మొక్కలు నాటడం ఎంతో అవసరమని నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అలాగే మీ పుట్టినరోజు గాని పెళ్లిరోజు అయిన గుర్తుగా ఒక్క మొక్క నాటాలని అన్నారు పెద్దపల్లి పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడం జరిగిందని దయచేసి పట్టణ ప్రజలు నిత్యావసర సరుకులకు వచ్చేటప్పుడు బట్ట సంచులు వెంటతీసుకొని రావాలని అన్నారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో బందంపల్లిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,అకౌంటెంట్ నాగవేణి,వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు,జవాన్లు,మెప్మా ఆర్పీలు, ఓటీలు మరియు SSG మహిళలు,వన మహోత్సవం సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతితో భూ సమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/ముత్తారం :** భూభారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని, రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.గురువారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, పోతారం గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. భూ రికార్డులో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం,ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పోతారం గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ షఫీ మహమ్మద్ పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమాలలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాజాబాబు, శ్రీధర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు పంపిణీ



**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వనమహోత్సవంలో భాగంగా జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో మొక్కలు నాటి, మెప్మా సంఘ సభ్యులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ జి.రాజిరెడ్డి మాట్లాడుతూ ఒక మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు తమ ఇంటి నుంచే మొక్కలు నాటడం మొదలు పెట్టాలని, చుట్టూ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. మున్సిపల్ ఏఈలు నరేష్, వికాస్, టిపిబివో దీపిక, అర్బన్ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉస్మాన్ పాషా, కుమార్, రాజేందర్, మెప్మా, సివిల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు, హరితహారం సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రామడుగు:** యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురాం గౌడ్ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని దేశరాజుపల్లిలోని ప్రశాంతిభవన్‌లో కేక్ కట్ చేసి అనాథ పిల్లలకు కేక్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చాజి హరీష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాపురాజు, నేరెళ్ల మల్లేశం, అనిల్ ,మధు, సంతోష్, అజయ్, మహేష్, సాయి, సాగర్, ఎండి ముషా, తదితరులు పాల్గొన్నారు.

### గంగాధరలో



**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండన్నపల్లి సహస్ర లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధురానగర్ చౌరస్తాలో భారీ కేక్ కట్ చేశారు. మధురానగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని 33 గ్రామాల్లోని ఆలయాల్లోపూజలు చేసి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

### బూరుగుపల్లిలో

**ప్రజాపక్షం/గంగాధర:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను గంగాధర మండలం బూరుగుపల్లిలో ఘనంగా నిర్వహించారు. బూరుగుపల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే సత్యం పేరు రాసి ఉన్న కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. చుట్టుపక్కల గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో తరలివచ్చారు. నాయకులు బైరిశెట్టి సంపత్, బూరుగు గంగన్న, అంజయ్య, సాగి అజయ్‌రావు, దూలం ఆంజనేయులు, ఆడెపు సత్యం, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ ఫండ్ నిబంధనలు సవరించాలని వినతి...!

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు అమలు చేస్తున్న వెల్ఫేర్ ఫండ్ నిబంధనలు సవరించాలని, మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహ రెడ్డికి వినతి పత్రం అందజేశారు, అనంతరం ఈ సందర్భంగా ఆయన చరవాణి ద్వారా విలేకరులతో మాట్లాడుతూ. న్యాయవాదులు చెల్లించే వెల్ఫేర్ టికెట్ ధరని అమాంతం పెంచిన సందర్భంగా న్యాయవాదులకు అందించే ప్రయోజనాన్ని కూడా అదే నిష్పత్తిలో పెంచాలని అన్నారు. ప్రస్తుతం న్యాయవాదులకు లభిస్తున్న మెడికల్ ఎయిడ్ ను రూపాయలు 25 లక్షలకు పెంచాలని అలాగే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ని వీలయినంత తొందరగా అమలు చేయాలని సెక్షన్ 35 బియన్ఎస్ (41 సిఆర్పీసి) ని వెంటనే రద్దు చేయాలి అని వారు కోరారు.

# గురు స్వామికి అండగా కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కుందారపు పోచమల్లు గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ప్రజల బాగోగుల కోసం నిత్యం అమ్మవారి ఆలయంలో ఎలాంటి ఫలపేక్ష ఆశించకుండా సేవలు అందిస్తున్నారు.పోషమల్లుకు గుండెపోటు రావడంతో జగిత్యాల లోని హాస్పిటల్ కి తరలించగా హాస్పిటల్ వైద్యులు ఆపరేషన్ చేయాలి ఆపరేషన్ కు ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని ఇక్కడ కాకుండా హైదరాబాద్ కి వెళ్లాలని తెలిపారు .తక్షణమే హైదరాబాద్ తీసుకువెళ్లి నిమ్స్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయడం జరిగింది. విషయం తెలిపిన వెంటనే హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్లి పోషమల్లును పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు అందించిన గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది రామచందర్ రెడ్డి.వీరితోపాటు ఎస్ ఆర్పి సేవాసమితి గ్రూప్ అడ్మిన్ రమేష్ రెడ్డి ఐదువేల రూపాయలు, అందించి మనోధైర్యం చెప్పారు. ఆలయ పూజారి సత్యనారాయణ 11వేల రూపాయలు వారి



కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. గురు స్వామికి కష్ట కాలంలో అండగా ఉండాలని అమ్మవారు మనందరినీ కరుణిస్తుందని అమ్మవారి ఆలయానికి సేవ చేసిన ఒక మంచి వ్యక్తికి ఆర్థిక సహాయం చేయాలనుకునే వారు వారి కుమారులు కైలాసం, రమేష్ 7997035459, 7675883306 ఫోన్ పే నంబర్లకు సహాయం చేయవలసిందిగా కోరుతున్నాం.

## తనుగుల గ్రామంలో రెవెన్యూ సదస్సు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సు గురువారం నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకట రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులో మొత్తంగా 123 ధరఖాస్తులు వివిధ భూమస్యలపై వచ్చాయని, గ్రామాలలో జరిగే భూభారతి రెవెన్యూ సదస్సులు రైతులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్‌వో, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## ధర్మారం పిఎసిఎస్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన నిర్మానానికి అధ్యక్షుడు కట్టంగూరు శ్రీకాంత్‌రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ నూతన భవనం కోసం ఎస్‌డిఆర్‌ఎఫ్ నిధుల నుంచి రూ.20 లక్షలు కేటాయించడం జరిగిందని, వారికి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి, డైరెక్టర్లు పోల్నేని జగన్‌రావు, పాత టిఆర్‌వి ప్రసాద్, మహేష్, భాస్కర్, మేడిపల్లి శ్రీనివాస్, పొన్నం రమణ, పూరెల్లి భద్రయ్య, బండి స్వరూప, చేనేత సహకార సంఘం చైర్మన్ పెండెం సర్వేశం, మాజీ సర్పంచ్ పైడిపల్లి ఆంజనేయులు, సీఈవో గిర్నీటి శ్రీనివాస్, సంఘం సభ్యులు, రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు తిరిగి అప్పగింత

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని బీసు తిరుపతి, ఏనుగుల క్రాంతి, బాబు జానీ, బొల్లా రాజు మొబైల్ ఫోన్లు పోగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా జమ్మికుంట రూరల్ సిఐ ఇల్లందకుంట ఎస్ఐ దీపక్ కుమార్ ట్రేస్ చేసి మొబైల్ ఫోన్‌లు వెతికి పట్టుకుని గురువారం ఫిర్యాదుదారులకు అందజేశారు. ఈ సంధర్బంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్నారుల ఆత్మీయ నేస్తం బాలభవన్ : కలెక్టర్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** చిన్నారులకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణనిస్తూ వారికి బాలభవన్ ఆత్మీయ నేస్తంగా మారిందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆడిటోరియంలో విద్యాశాఖ, బాలభవన్ ఆద్వర్యంలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. 45 రోజుల శిక్షణ శిబిరంలో సంగీతం జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, మృదంగం, కర్ర సాము, అబాకస్, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్, యోగా అంశాల్లో నిపుణులు సుమారు 938 మంది చిన్నారులకు శిక్షణ ఇచ్చారు. ముగింపు వేడుకల్లో చిన్నారుల ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలభవన్ శిక్షకులు ఓపికగా



చిన్నారులకు శిక్షణనిస్తూ వారిలోని ప్రతిభను వెలికితీస్తున్నారని పేర్కొన్నారు. దీంతో విధ్యార్థులకు కళలపై ఆసక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాని యంత్రణ అధికారి అశోక్ రెడ్డి, బాలభవన్ సూపరింటెంట్ మంజులా దేవి, ఇన్‌స్ట్రక్టర్ శ్రీధర్, చిన్నారుల తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాపక్షం/ధర్మపురి:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుంచుకోవాలని జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం సిడిఎంఎ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఆధ్వర్యంలో కోరండ్లపల్లె చెరువువద్ద మొక్కలు నాటారు. అనంతరం ధర్మపురి గోదావరి



నదీ తీరంలో శ్రమదానం జరిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు నదీ స్నానానికై వచ్చిన భక్తులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను నిషేదించి ప్లాస్టిక్ రహిత పట్టణంగా ధర్మపురిని తీర్చిదిద్దాలని కమిషనర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ బాలే గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్, వార్డు అధికారి, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజలందరిని కంటికిరెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు గూడును నిర్మించి ఆశ్రయం కల్పించాలనే ధృఢ సంకల్పంతో అందిస్తున్న ఇందిరమ్మ ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై అర్హులైన లబ్దిదారులకు అందజేశారు. ముత్యంపేట, రాఘవపేట, హుస్సేన్ నగర్, సిరిపూర్, నడికుడ గ్రామాలకు చెందిన గూడు లేని అర్హులైన లబ్దిదారులను ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి 109 నిరుపేదలకు ప్రొసిడింగ్‌లను పంపిణీ చేశారు. పేదవారి ఆత్మగౌరవానికి సొంత ఇంటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గత ప్రభుత్వం హాయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూములు నేటి వరకు పూర్తి స్థాయిలో అందజేయలేదని, నిర్మాణ దశలోనే ఉండిపోయాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఎవరూ ఆగమాగం కావద్దన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లనునిర్మించేలా శ్రీకారం చుట్టిందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, పిఎసిఎస్ జిల్లా డైరెక్టర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రేషన్‌షాప్‌ను పరిశీలించిన కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి గురువారం హుస్నాబాద్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో రేషన్‌దుకాణం 3811012 నెంబర్ గల దుకాణంలో ప్రజాపంపిని వ్యవస్థ క్రింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల బియ్యం అనగా .జూన్, జూలై, అగస్టు సంబందించి సన్న భియ్యం పంపిణిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రేషన్‌దారులకు పంపిని విధానంలో ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని మరియు బియ్యం నాణ్యతపై రేషన్‌దారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే చౌకధర డీలరుకు నూతన ఇపాసు డివైస్‌లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ ని పని విధానం లో ఏమైన ఇబ్బందులు ఉన్నాయనా అని అడిగి తెలుసుకున్నారు. పంపిని ఈ నెల 30 వరకు జరుగుతుందని తెలిపారు. పంపిని విషయంలో ఏమైన ఇబ్బందులు ఉంటే డీలర్ సంబందిత అధికారులను అడిగి తెలుసుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అహమ్మద్‌హామీద్, అర్‌డివో రామూర్తి, డిఎం సివిల్ సప్లయి ప్రవీన్, పౌరసరఫరాల అధికారి తశీల్దార్, డి టి పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదినం పురస్కరించుకుని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం 38 మంది రక్తదానం చేసి కరీంనగర్ ఆయుష్ రక్తనిధికి అందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగన్న, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, జక్కుల అనిల్, చుప్ప శ్రీనివాస్, పత్తిపాక నరేష్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, పెరుమాండ్ల రవీందర్, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్లెం రవీందర్ రెడ్డి, ఈర్ల స్వామి, నల్లాల అఖిల్, కొత్తూరు అజయ్, ఒరుగుల శేఖర్, సముద్రాల మల్లేశం, కనుమల్ల రాజశేఖర్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, బత్తిని తిరుపతి, కళ్యాణం శ్రీనివాస్, వలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా..

### వ్యక్తి అక్కడిక్కడే మృతి

**ప్రజాపక్షం/మల్లాపూర్:** అప్పటివరకు ఆడుతూ పాడుతూ తన వ్యవసాయ భూమిలో దున్నడానికి వెళ్లి వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా కొట్టడంతో ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ చెదలు ప్రవీణ్(32) అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందిన విషాదకర ఘటన రాఘవపేట గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రవీణ్ తన కొడుకు శ్రీహన్ తో కలిసి గ్రామాన్ని ఆనుకుని కొద్ది దూరంలో ఉన్న తన వ్యవసాయ భూమిలో పని చేసుకుని ఇంటికి వచ్చే సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పక్కకు దూసుకెళ్లగా అదుపు తప్పడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. కాగా ఈ ప్రమాదంలో ట్రాక్టర్ మీద పడడంతో ప్రవీణ్ మృతి చెందగా, అతని కుమారుడు శ్రీహన్‌కు తీవ్రగాయాలు అవడంతో వెనువెంటనే ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టి పూర్తి వివరాలను వెల్లడించాల్సి ఉంది.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** భూ భారతి తో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహశీల్దార్ బిఎస్ఎస్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గోధూర్, అమ్మక్కపేట గ్రామాలలో గురువారం రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ గ్రామ సభలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. రైతులు తమ భూములకు సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలలో దరఖాస్తు చేసుకున్నట్లయితే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు ఆయన సూచించారు. కాగా భూ భారతి గ్రామ సభకు సంబంధించి గోధూరు గ్రామంలో 58మంది, అమ్మక్కపేట గ్రామంలో 13 మంది రైతులు తమ భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నట్లు తహశీల్దార్ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఆర్ఐలు రేవంత్ రెడ్డి, రాస మల్ల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, పూదరి నర్సాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుస రాజేశ్వర్, కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై అమృత్ మిత్రలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రామగుండంలోని పట్టణ ప్రకృతి వనం, నగర వాటిక ఆవరణలో పెద్దపల్లి అదనపు కలెక్టర్, ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ గురువారం మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని ఆమె అన్నారు. త్వరలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న స్వశక్తి మహిళలలో ఆసక్తి ఉన్న వారిని అమృత్ మిత్రలుగా నియమించి వారిచే మొక్కలు నాటించి సంరక్షణ చర్యలు చేపడ్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 30 మంది



స్వశక్తి మహిళలు అమృత్ మిత్రలుగా సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ నాయిని వెంకటస్వామి, డిప్యూటి ఈఈ షాభాజ్, అసిస్టెంటు ఈఈ తేజస్విని, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా సిబ్బంది, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## ‘నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద’



**ప్రజాపక్షం/రామగుండం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ‘నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద’ అనే కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం మూర్మూర్ ఆదర్శ అంగాన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దారు ఎం.తిరుపతి, గిర్ధావర్ శ్రీమాన్, పంచాయతి కార్యదర్శి కమల, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు పెండ్యాల విమల, కారోబార్ పీతాంబర్, విద్యాకర్, ఎఎన్ఎం శిరీష, ఆశ వర్కర్ శిరీష, జ్యోతి, సిమ్రాన్ ఆర్యలు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడిన మహిళ

ప్రజాపక్షం / ముస్తాబాద్ ః ముస్తాబాద్ మండలానికి చెందిన ముక్క ఎల్లవ్వ గురువారం దుబ్బాక రోడ్డు నుండి బస్టాండ్ వైపు నడుచుకుంటూ హాస్పిటల్‌కు వెళ్లే క్రమంలో వీధి కుక్కలు ఆమెపై దాడి చేశాయి. ముక్క ఎల్లవ్వ తీవ్రగాయాలు కాగా పోతుగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆసుపత్రిలో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆశ్రమంలో ‘కోలేటి’ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణంలోని తబితా బాలల సంరక్షణ కేంద్రం ఆశ్రమంలో రామగుండం పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలేటి దామోదర్ పుట్టినరోజు వేడుకలను మద్ది అన్వేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్, టీఆర్‌వీకెఎస్ రాష్ట్ర నాయకుడు టి.కృష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతో జీవవైవిధ్యం పెరుగుదల



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఎన్‌టిపిసిలో గ్రీన్‌వాక్, మాస్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పర్యావరణ స్థిరత్వం కోసం తగిన విధంగా మొక్కలు నాటి ప్రోత్సహించడంతో పాటు ఉద్యోగులు, స్థానిక ప్రజల్లో అవగాహన పెంచాలనే లక్ష్యంగా ఎన్‌టిపిసి చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్‌టిపిసి రామగుండంతెలంగాణ విద్యుత్తు ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ చందన్‌కుమార్ సమంత అన్నారు. ఆయన నేతృత్వంలో ఎన్‌టిపిసి పీటీఎస్‌లోని మెయిన్ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి గ్రీన్‌వాక్‌ను ప్రారంభించారు. జెండా ఊపి అధికారులు, ఉద్యోగులతో కలిసి ఆయన పాల్గొన్నారు. మహాత్మాగాంధీ స్టేడియం సమీప తోటల పెంపకం స్థలంలో పండ్ల మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి సమిష్టి బాధ్యతగా పేర్కొంటూ పర్యావరణ దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎన్‌టిపిసి రామగుండంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తొలగించడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం కోసం జనపనార సంచులను ఆవిష్కరించి పంపిణీ చేశారు. బాలికా సాధికారిత మిషన్ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, తెలంగాణ ప్రాజెక్టు జీఎం(ఒఅండ్ఎం) ముకుల్‌రాయ్, జీఎం(ఆపరేషన్స్) కెసి.సింఘారాయ్ లతోపాటు పలువురు అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## డివిజన్ల పునర్విభజన పారదర్శకంగా చేపట్టాలి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** అధికార పార్టీ నేతల కోసం కాకుండా ప్రజలకు అనుకూలంగా డివిజన్ల పునర్విభజనను పారదర్శకంగా చేపట్టాలని కోరుతూ రామగుండం నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీకి గురువారం వినతిపత్రం అందజేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. రామగుండం బల్దియా డివిజన్ల పునర్విభజన ముసాయిదా నోటిఫికేషన్ గందరగోళంగా ఉందని, తప్పుల తడకగా డ్రాఫ్టింగ్ నోటిఫికేషన్ తయారు చేశారని విమర్శించారు. మున్సిపల్ సిబ్బంది కార్యాలయంలో కూర్చొని కాకుండా డివిజన్లలో పర్యటించి ప్రజాభిప్రాయం సేకరణ చేసి ముసాయిదా తయారు చేయాలన్నారు. ఓటరు జాబితా పొంతన లేకుండా



ఉండడం వల్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. 33వ డివిజన్ పునర్విభజనలో పలు అనుమానాలు ఉన్నాయన్నారు. దళిత డివిజన్ల రిజర్వేషన్లకు భంగం కలిగిస్తే హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.

## భూతాపం నివారణకై మొక్కలు పెంచడమే మార్గం




**ప్రజాపక్షం/గోదావరిఖని :** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా గోదావరిఖనిలోని సింగరేణి ఆర్‌జి1 ఏరియా జీఎం కార్యాలయంలో గురువారం వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం డి.లలిత్‌కుమార్ పాల్గొని అధికారులు, ఉద్యోగుల చేత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో భూతాపం విపరీతంగా పెరిగిపోతున్నదని దీని నివారణకు అధిక మొత్తంలో మొక్కలను నాటాలన్నారు. మనం పీల్చే గాలి, తాగే నీరు, పంచ భూతాలను మనం ఏవిధంగా కలుషితం చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించుకొని వాటిని మనం కలుషితం కాకుండా నివారించి పర్యావరణాన్ని, ప్రకృతిని మనం కాపాడుకోవాలన్నారు. సింగరేణి ద్వారా మొక్కలను నాటడమే కాకుండా వాటిని పునర్జీవం కూడ కల్పించడం జరుగుతుందన్నారు. సింగరేణి పరివాహాక ప్రాంతాల్లో అత్యధిక శాతం మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం క్వాలిటి బైద్య, ఎన్విరాన్‌మెంటు అధికారి అంజనేయప్రసాద్, సీఎంవోఎఐ శ్రావణ్‌కుమార్, ఏఐటీయుసి ప్రతినిధి రాజు, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు నాగేశ్వర్‌రావు, దాసరి వెంకటేశ్వర్‌రావు, అంజనేయులు, కుమారస్వామి, జితేందర్‌సింగ్, సాయిప్రసాద్, ధనలక్ష్మిబాయి, బీమా, వరప్రసాద్, రవీందర్‌రెడ్డి, హనుమంతరావులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ గోశాలను సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేసి, కోడెల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను, చికిత్స అందిస్తున్న తీరును పరిశీలించారు, అస్వస్థతకు గురైన కోడెలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## భూ భారతితో సమస్యలు సత్వర పరిష్కారం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును అంతర్గాం తహసీల్దారు తూము రవీందర్ పటేల్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు అన్నివిధాలుగా సత్వర మేలు జరుగుతుందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు భూ సంబంధిత సేవలు సులభంగా, పారదర్శకంగా అందించేందుకు భూ భారతి అవకాశం కల్పిస్తుందన్నారు. గ్రామస్థాయిలో నెలకొన్న భూ సమస్యలు, పట్టాదారుల పాస్ పుస్తకాలు, నక్షాల ప్రకటనలు, హక్కుల గుర్తింపు వంటి అంశాలపై ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. రైతులు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు ఛేదించిన పోలీసులు

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామానికి చెందిన జంగపెల్లి మల్లయ్య గత కొద్ది రోజుల క్రితం కనబడటం లేదని వచ్చిన పిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన పోలీసులు సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా 24గంటల్లో జంగాపల్లి మల్లయ్యను గుర్తించి అతని విచారించగా తన కొడుకు స్నేహితుడైన మలకపేట గ్రామానికి చెందిన బోయిని రాజేందర్ దగ్గర 30లక్షలు డబ్బులు తీసుకుని తన కొడుకు ఇవ్వడం లేదని బోయిని రాజేందర్ తన స్నేహితులు కలకోట రవి, సందడికారి సతీష్, సుమంత్‌లతో కలిసి జంగపల్లి మల్లయ్యను కిడ్నాప్ చేసి డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. ముస్తాబాద్ ఎస్సై గణేష్ నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు. మరో నేరస్థుడు సుమంత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు. తాత ముత్తాతల కాలం నుండి హైందవ సంస్కృతిని రక్షిస్తూ గ్రామాల్లో పోచమ్మ తల్లికి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. మూల వాగులో,ఆలయ పరిసరాల్లోకి మురికి నీరు కలవకుండా,3 కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించి ఫైపు లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మాణం కోసం 60 లక్షలతో ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని త్వరలోనే నిధులు మంజూరు ఏ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా ఎస్‌పిగా పాటిల్ కాంతిలాల్ సుభాష్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి డివి. శ్రీనివాసరావును మెదక్ జిల్లాకు బదిలీ చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సౌత్‌ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న పాటిల్ జిల్లాకు నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా లో వివిధ సేవాకార్యక్రమాలను నిర్వహించడం తో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్‌పి శ్రీనివాసరావు ప్రత్యేకత కనపర్చారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడాలి

ఆసిఫాబాద్ ఎఎస్‌పి చిత్తరంజన్



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆసిఫాబాద్ ఎస్‌పి చిత్తరంజన్ పేర్కొన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో సుమారు 300 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. నాటే ప్రతిమొక్క ప్రతిఫలం భావితరాలకు అందుతుందని అన్నారు. కేవలం చెట్లు మాత్రమే ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మనకు మంచి చేస్తాయన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం, భవిష్యత్ తరాలకు కోసం చెట్లను నాటాలని, నాటిన ప్రతిమొక్కను పర్యవేక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. జిల్లాలోని జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో..




**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెంచికల్‌పేట్ రేంజ్ అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అటవీ క్షేత్రాధికారి కార్యాలయం నుండి మండల కేంద్రంలోని చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ప్లాస్టిక్ వాడకంవల్ల పర్యావరణానికి కలిగే అనర్థాల గురించి వివరించారు. ముఖ్యంగా, దుకాణదారులకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ప్రత్యామ్నాయాలను వాడటంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేంజ్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

వేమనపల్లిని హబ్‌గా మార్చి దందా

పోలీసులు, పశువైద్యశాఖపై తీవ్ర అనుమానాలు!





**ప్రజాపక్షం/ చెన్నూర్ :**

బక్రీద్ పండుగ సమీపిస్తున్న తరుణంలో మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలోని వేమనపల్లి మండలంలో పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అధికార యంత్రాంగం నిఘాపెంచామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. ఉన్నతాధికారులు కఠినచర్యల గురించి ప్రకటనలు చేస్తున్నప్పటికీ, కిందిస్థాయి అధికారులు ఈ దందాకు పూర్తిగా సహకరిస్తున్నారనే తీవ్రఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా చెన్నూరు నియోజకవర్గంలోని వేమనపల్లి మండలం ఈ అక్రమ రవాణాకు కీలక కేంద్రంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు.

### ప్రాణహిత మార్గం.. అక్రమ దందాకు అడ్డదారి!

మహారాష్ట్రలోని పలు గ్రామాల నుంచి తక్కువ ధరకు పశువులను కొనుగోలు చేసి, ప్రాణహిత నది మీదుగా వేమనపల్లి మండలంలోని నిర్మానుష్య ప్రాంతాలకు రాత్రివేళల్లో తరలిస్తున్నారు. అక్కడ పశువులను నిలిపి, స్థానిక అధికారులతో, అండదండలతో అక్రమంగా రహదారి చీటీలు తయారు చేసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వాహనాల్లో పశువులను కుక్కి, నీల్వాయి, కోటపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం నిరాటంకంగా రవాణా చేస్తున్నారు. ఇదంతా అధికారుల దృష్టికి రాకుండా జరగడం తీవ్ర అనుమానాలకు దారితీస్తోంది. నిరంతరం ఈ మార్గాల్లో మూగజీవాలతో వాహనాలు వెళ్తున్నా, పోలీసులు, పశువైద్య శాఖ అధికారులు పట్టిపట్టనట్టు ప్రవర్తిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

### సమాచారమిచ్చిన వారిపైనే కేసులా!

కొద్దిరోజుల క్రితం నీల్వాయి పోలీసులకు కొందరు వ్యక్తులు పశువుల అక్రమ రవాణా గురించి సమాచారం అందించారు. సమాచారం ఇచ్చిన వారిపైనే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారని తెలుస్తోంది. అక్రమంగా పశువులను తరలించిన వారిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల సహకారం లేని పరిస్థితుల్లో సామాన్యులు ఏం చేయగలరంటూ స్థానికులు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు అప్రమత్తమై అసలు సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఇతర అధికారుల పాత్రపై కూడా పారదర్శక విచారణ జరిపించాలని స్థానికులు, జంతు ప్రేమికులు కోరుతున్నారు.

### కవ్వాల్ టైగర్‌జోన్ ఇన్‌చార్జి సెక్షన్ ఆఫీసర్ సస్పెన్షన్

**ప్రజాపక్షం/జన్నారం:** కవ్వాల్ టైగర్‌జోన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జి సెక్షన్ ఆఫీసర్ శేషారాం నాయక్‌ను సస్పెండ్ చేస్తూ కాళేశ్వరం జోన్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సిసిఎఫ్) ఆదేశాలు జారీ చేశారు. ఉన్నత అధికారుల పర్యటన సందర్భంగా నిర్లక్ష్యం వహించడంతో పాటు, పాటించాల్సిన ప్రోటోకాల్‌ను పాటించనందుకు శేషారాం నాయక్‌పై ఈ చర్యలు తీసుకున్నట్లు అటవీ శాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**ప్రజాపక్షం/కాసిపేట :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాసిపేట గనిలో వేడుకలు ఘనంగా జరిగాయి. బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతలు దెబ్బతింటున్నాయని, భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణం అందించాలంటే ఎక్కువ మొక్కలు నాటాలని అన్నారు. ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్ మాట్లాడుతూ, ఇప్పటికే మనం ఆక్సిజన్‌ను కొనుక్కుంటున్నామని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కెకె గ్రూప్ ఏజెంట్ రాంబాబు ప్లాస్టిక్ వల్ల భూమికి జరిగే నష్టాన్ని వివరించారు. గుర్తింపు పొందిన సంఘం ఎఐటియుసి బెల్లంపల్లి బ్రాంచి సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ, పరిశ్రమల వల్ల పెరుగుతున్న కాలుష్యం, వ్యర్థాల వల్ల కొత్త వ్యాధులు వస్తున్నాయని, ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. గని మేనేజర్ భూశంకరయ్య మాట్లాడుతూ, మొక్కలు ప్రాణవాయువుతో పాటు పండ్లు, కలపనిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసి, గని ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడుతున్న ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మినారాయణ, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్, రక్షణ అధికారి నిఖిల్ అయ్యర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సంక్షేమ అధికారి జీషాన్, అండర్ మేనేజర్ సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ముందస్తు చర్యలతోనే ప్రమాదాల నివారణ సాధ్యం

**ప్రజాపక్షం / కాసిపేట:** గనుల్లో ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తప్పనిసరని బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్ పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా జూన్ నెలలోనే ప్రమాదాలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్, కెకె గ్రూప్ ఏజెంట్ రాంబాబు మాట్లాడుతూ, కార్మికులు సురక్షితంగా పని ప్రదేశానికి చేరుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కాసిపేట గని మేనేజర్ భూశంక రయ్య తమ గనిలో ప్రమాదాలసంఖ్య గణనీయంగా తగ్గిందని, సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో భద్రతా ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే..

# నాణ్యమైన విద్య అందిస్తున్నాం



**ప్రజాపక్షం/తాండూర్:** ప్రభుత్వపాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలపై ఉందని మండల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి మల్లేశం అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధి శాఖ కార్యాలయంలో మండలంలోని వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా డిజిటల్ బోధన కొనసాగుతోందని, ఆంగ్ల మాధ్యమంలో బోధన అందుతున్నదని వివరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలు, త్రాగునీరు, విద్యుదీకరణ, టాయిలెట్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఐకెపి ఎపిఎం, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, ఐకెపి సిసిలు, సిఆర్‌పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ తిర్యాణి :** మండలంలోని అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తిర్యాణి మండల అభివృద్ధి శాక అధికారి మల్లేష్ అన్నారు. గురువారం తిర్యాణి మండల పరిషత్ కార్యాలయంలో బడిబాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామంలోని బడీడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని, ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపట్ల విశ్వాసంపెరిగేలా పనిచేయాలని సూచించారు. ఎంఈఓ అంజయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఈజీఎస్ ఎపిఓ సాకీర్ ఉస్మాని, ఎపిఎం శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, సిసిలు శ్యాంలాల్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

తహశీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్‌పాండే

**ప్రజాపక్షం / హాజీపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు, భూ యజమానులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హాజీపూర్ తహశీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే సూచించారు. గ్రామస్థాయిలో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి భూసంబంధిత సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. మండలంలో మొత్తం 52 దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ తెలిపారు. వీటిలో గుడిపేట్ గ్రామ శివారులో 39, కర్ణమామిడి గ్రామ శివారులో 13 దరఖాస్తులు నమోదైనట్లు వివరించారు. 3రోజులుగా మండలంలో మొత్తం 97 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. భూముల విస్తీర్ణాల్లో తేడాలు, విరాసత్ (వారసత్వ) సంబంధిత సమస్యలు, భూరికార్డుల విభేదాలు వంటివి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, నాయబ్ తహశీల్దార్ అతిష్, గిర్దావర్‌లు మంగ, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం వాసికి ప్రతిష్ఠాత్మక సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు



**ప్రజాపక్షం/జన్నారం:** మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణానికి చెందిన విద్యావేత్త డా. కస్తూరి సతీష్ కుమార్‌కు ప్రతిష్ఠాత్మకమైన సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో జరిగిన అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యా రంగంలో అందించిన విశేష సేవలను గుర్తించి, ఈ గౌరవాన్ని కల్పించారు. డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ, జిఎస్‌హెచ్‌టిఎ అకాడమీ చైర్మన్ డా.ఎంవి.ప్రసాద్ చేతులమీదుగా డా.సతీష్ అవార్డును స్వీకరించారు. సినీనటుడు డా.బాబు మోహన్, సామాజిక సేవకులు పృథ్వీరాజ్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి:ఎంపిడిఓ

**ప్రజాపక్షం /కాగజ్‌నగర్ రూరల్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కాగజ్‌నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలునాటి వాటిని సంరక్షించడంవల్ల కాలుష్య నియంత్రణకు తోడ్పడడమే కాకుండా, భవిష్యత్ తరాలకు సురక్షితమైన పునాది వేసిన వారమవుతామని తెలిపారు. ఎన్‌జిఓ కాలనీ కార్యదర్శి సునీల్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై శంకుస్థాపన: ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండలం లోని బ్రహ్మేశ్వర ఆలయంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో క్యాటిల్ షేడ్(గోశాల), పబ్లిక్ టాయిలెట్స్ రూమ్స్ నిర్మాణ పనుల భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. ఆలయ అర్చకులు, భక్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మంత.. విలువైంది మొక్క




**ప్రజాపక్షం/ఖానాపూర్‌రూరల్:** పపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని గురువారం మస్కాపూర్ హైస్కూల్లో మొక్కలు నాటి, భూమిపై మానవాళి మనుగడ సాగించాలంటే మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆకాంక్షిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోనగిరి.నరేందర్‌రావు మాట్లాడుతూ మనిషి జీవితంలో మొక్క అమ్మ అంత విలువైంది. కార్యక్రమంలో హైస్కుల్ ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,పిడిసి అధ్యక్షుడు అడ్వాల శంకర్, రాచర్ల లక్ష్మ ణ్, ఉప్ప భీమయ్య, ఇంచార్జీ కార్యదర్శి లక్కం మల్లేష్ యాదవ్, టీచర్లు వెన్నం అంజయ్య, రాపర్తి కిషన్ ప్రసాద్, షేక్ ఇమ్రాన్, కరోబార్ ఉప్పు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స..



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యబృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రానాపాయస్థితి నుంచి కాపాడారు. ముధోల్ మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన చిన్నమ్మ (58) అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పి, శ్వాసతీసుకోవడం ఇబ్బంది అనారోగ్యపు సమస్యలతో బైంసాలోని ఏరియా ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం ఇన్ పేషెంట్ విభాగములో చేర్పించారు. వైద్యాధికారులు బృందం బాధితమహిళ కడుపులో 6 కిలోల బరువున్న కణితిని గుర్తించారు.గురువారం ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణుల బృందం డా.ఆపూర్వ రజనీకాంత్,డా.ప్రీతిల నేతృత్వంలో బాధిత మహిళకు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు.రెండున్నర గంటల పాటు కొనసాగిన శస్త్ర చికిత్సలో బాధిత మహిళ కడుపులో గల 6 కిలోల కణితిని తొలగించారు.వైద్య బృందాన్ని ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.కాశీనాథ్ అభినందించారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి..

## నిర్మల్ అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల పక్షం నల్ల బ్యాడ్జీలతో నిరసన




**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** మధ్యభారతంలో అడవులను కార్పొరేట్లకు అప్పగించాలనే ఉద్దేశంతోవాటిని రక్షస్తున్న మావోయిస్టులను, ఆదివాసులను చంపేసే ఉద్దేశంతో కేంద్రం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగారును వెంటనే ఆపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్‌లోని అంబేద్కర్ విగ్రహంవద్ద పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వనరులను కారుచౌకగా బడాబాబులకు అప్పజెప్పడంలో భాగంగానే ప్రజా ఉద్యమాలపైన పోరాటాలపైన, సాయుధ పోరాటాలపైన తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తూ కగార్ పేరుతో ఎన్కౌంటర్లతో ప్రజా ఉద్యమకారులను నిర్మూలనకు ఒడిగట్టిందని నేతలు విమర్శించారు. మేధావులు, ప్రజా ఉద్యమకారులు మావోయిస్టులతోటి చర్చలు జరపాలని రాజ్యాంగాన్ని రక్షించాలని ప్రతిపాదిస్తుంటే కేంద్రం మాత్రం వారినిర్మూలనకు పూనుకుంటున్నదని ఇప్పటికైనా బూటకపు ఎన్కౌంటర్లు చేయడం మానివేసి మావోయిస్టులతో చర్చించి ఆదివాసులను దేశవనరులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. శాంతి చర్యల కమిటీ నాయకులు అజయ్ టీజెఏసీ జిల్లా చైర్మన్ ఆరేపల్లి విజయ్ కుమార్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు రమేష్ సిపిఐఎంఎల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్‌జిల్లా కార్యదర్శి కే.రాజన్న సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జే.రాజు, ఎస్సీ,ఎస్టీ అక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకులు డి.రాములు, టియుసిఐ జిల్లా కార్యదర్శి ఏఐఏడబ్ల్యూ జిల్లా కార్యదర్శి నాగెల్లి నరసయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్‌పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం..

ఎంపిడిఓ శివకుమార్



**ప్రజాపక్షం/ముధోల్ :** మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడుదామని ముధోల్ ఎంపీడీవో శివకుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని విట్టోలి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. మొక్కలు ఉండడంవల్ల పర్యావరణ సమతుల్యతో అతివృష్టి, అనావృష్టి ఏర్పడదని పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి జీవకోటికి ఎల్లవేళలా నీరందుతుందని వెల్లడించారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందించే మూలాలుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపిఓ శిరీష,టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్,అంబేద్కర్ సంఘ పెద్దలతో డాక్టర్ దేవేందర్‌రెడ్డి,బిజెపి నాయకులతో విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత కిష్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగిందని అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సాయన్న అసెంబ్లీ జాయింట కన్వీనర్ సుమన్ మాజీ జెడ్పిటిసి రమేష్,సరస్వతి మాజీ సర్పంచ్ శైలజ అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు శంకర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఇండియా చాలెంజ్.. బిఆర్ఎస్ నాయకులు..



**ప్రజాపక్షం/దిలావర్పూర్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా హరితసేన అధ్యక్షుడు రాథోడ్ అశోక్ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినిపల్లి సంతోష్‌కుమార్ సూచనమేరకు దిలావర్పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో మొక్కలునాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, తెలంగాన రాష్ట్రాన్ని ఆకుపచ్చగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మండల టిఆర్ఎస్ కన్వీనర్ చిన్నారెడ్డి,కొప్పుల శ్రీనివాస్ శేఖర్,అరుణ్ మైనార్టీ అధ్యక్షుడు అమీర్ తదితరులు ఉన్నారు.

# చెకుడ్యామ్ కూల్చినవారిపై కఠినచర్యలు తీసుకోవాలి

టి.పి.జె.ఎ.సి చైర్మన్ ఆరేపల్లి విజయ్‌కుమార్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** వేసవికాలంలో నిర్మల్ పట్టణంలో నీటిఎద్దడి నివారణకు సాకెర గ్రామశివారులో ప్రభుత్వం చెక్‌డ్యామ్ నిర్మాణం చేపటింది. ఈ నిర్మాణం వలన ఎండాకాలం నిర్మల్ పట్టణంలో నీటి కరువు తీరడంతో పాటుగా సాకెర పరిసరగ్రామాల్లో భూగర్భజలాలు పుష్కలంగా పెరిగాయి. పంట పొలాలకు సాగు నీరుకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇట్టి చెక్‌డ్యామ్‌ను అధికారులు అకారణంగా కూల్చివేయడం క్షమించరానినేరమని నిర్మల్ జిల్లా తెలంగాణ ప్రజాజాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ అన్నారు. సాగునీరు, తాగునీరు అవసరాలకు చెక్‌డ్యామ్ నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టిందనే విషయాన్ని మరిచిపోరాదని తెలియజేశారు. సాకెర చెక్ డ్యామ్ పరిశీలనలో వీరితో పాటు మాస్ లైన్ నాయకులు కట్ల రాజన్న,రామలక్ష్మ ణ్,బక్కన్న,గంగన్న హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కనాటాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెట్లు మనకు నీడను, ఆక్సిజన్‌ను సమతుల్యతను కాపాడతాయి. వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొరకు పోరాడే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాలుష్యం నేపథ్యంలో అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ప్రతి ఒక్కరూ తమ జన్మదినాలు మొక్కలునాలని సంరక్షించుకోవాలని సూచించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతావాది గడ్డం సుభాష్



**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లోని ముక్తాదేవి నగర్ లో గల 8 సంవత్సరాలున్న అభిరామ్ అనే ఓ బాలుడు బుధవారం రాత్రి వారి ఇంటి ముందర రోడ్డుపై ఆడుతుండగా అనుకోకుండా చేయి విరిగింది.ఏమి చేయాలో తోచలేని పరిస్థితుల్లో అబ్బాయి తల్లిదండ్రులు ఎంతో ప్రాణాలు కాపాడిన స్థానిక వాసి గడ్డం సుభాష్ ను చరవాణి ద్వారా సంప్రదించగా మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి వారికి మెరుగైన చికిత్స కోసం బైంసాలోని జిడి ఆర్ హాస్పిటల్ కి పంపించారు.గడ్డం సుభాష్ అనారోగ్యంతో ఉన్నప్పటికీ సహాయం కోరిన వారి పట్ల ఎల్లపూడూ నేనున్నానంటూ స్పందిస్తున్నారు.స్వతహాగా తన ఆరోగ్యం బాగా లేకున్న సహాయం కోరిన వారికి కాదనకుండా తన స్వంత వాహనంలో అతని సోదరుడితో మంచి ఆసుపత్రికి పంపించడమే కాకుండా అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలన్నారు.దీంతో బాలుడి కుటుంబ సభ్యులు గడ్డం సుభాష్ కు చికిత్స అందజేసిన వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మొక్కలను రక్షించి పర్యావరణం కాపాడుకోవాలి

ఃశర్వానన్,ఛీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గండిరామన్న అర్బన్‌పార్క్ చించోలినందు మొక్కలు నాటిన శర్వానన్, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బాసర సర్కిల్, నిర్మల్ ఈ సందర్భంగా ప్లాస్టిక్ అంతం ప్రజల పంతం కావాలని సిసిఎఫ్ తెలిపారు. అర్బన్ పార్క్ సమీపంలో రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థులు, ఎన్జీవోలు, ప్రజాప్రతినిధులతో కలిసి అటవీ సిబ్బంది తొలగించారు. నాగిని, భాను జిల్లా అటవీ అధికారి నిర్మల్, భూమారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, అబ్దుల్‌హాది మార్కెట్ కమిటీ చైర్మన్ సారంగాపూర్, రామకృష్ణ అటవీ క్షేత్రఅధికారులు ఎండి నజీర్ ఖాన్,సారంగాపూర్, సంతోష్ కుమార్ డిఆర్ఓ నిర్మల్, అటవీ సిబ్బంది, విద్యార్థులు, ఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మొక్కలు పెంచాలి: డిఇఒ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటలని నిర్మల్ జిల్లా విద్యాశాఖధికారి వి.రామారావ్ పిలుపునిచ్చారు.పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం కద్దాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి పరమేశ్వర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, పర్యావరణ సమతుల్యాన్ని కాపడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందన్నారు.

రాబోయే రోజుల్లో ఆక్సిజన్ మాస్కులు ధరించుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. భావితరాల కొరకు ప్రతీ ఇంటిముందు, గుడి, బడి, ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టొరియల్ అధికారులు ప్రవీణ్ కుమార్, లింబాద్రి, పాఠశాల ఉపాధ్యాయులు కమలాకర్, వడ్యాల గణేష్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరు టూ ఇండస్ట్రీ

## పెళ్లి కానీ ప్రసాద్ సినిమాతో యువ దర్శకునిగా మెరిసిన అభిలాష్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో మట్టిలో పుట్టిన ఓ సాధారణ కుర్రాడు తాను కన్న కలలకు రూపమిస్తూ నవ్వుల వెనక వినూత్న సందేశాన్ని మిళితం చేసి 'పెళ్లి కానీ ప్రసాద్' అనే ప్రత్యేకమైన చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాడు. ఈ సినిమా ఇటీవలే తెలంగాణ పలు థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడింది. అభిలాష్‌రెడ్డి జిల్లాలోని ముబారక్‌నగర్ వాసి తల్లిదండ్రులు ముత్యంరెడ్డి, కుమసలతల కుమారుడు అభిలాష్‌రెడ్డి నగరంలోని ప్రముఖ విజయ్ పబిలక్ హైస్కూల్‌లో ఉన్నత విద్య పూర్తి చేశారు. వారి తల్లిదండ్రులు ఇక్కడే ఉంటూ కష్ట పడి చదివించి సినిమా రంగం మీద ఉన్న ప్రేమతో పలువురు సీనియర్ దర్శకుల వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ పని చేసి అనుభవం పొందాడు. కోవిడ్ సమయంలో ముగ్గురు మొనగాళ్లు సినిమాతో అరంగేట్రం చేసి ఔరా అనిపించాడు. ఇప్పుడు పెళ్లి కానీ ప్రసాద్ సినిమాతో తెలంగాణ యువతకు దగ్గరయ్యాడు. ప్రేక్షకుల ప్రేమ మాటల్లో నవ్వులు, కథలో కొత్తధనం, అన్ని మంచి స్పందన తెచ్చుకున్న విషయం తెలిసిందే. గురువారం ఓటీటీ ద్వారా విడుదల అయింది. ఇప్పుడు ఈ సినిమా మీ ఇంటికి వచ్చింది. నేటి నుండి పెళ్లి కానీ ప్రసాద్ సినిమా అమెజాన ప్రైమ్ వీడియలో స్రీఓట్టమిం గ్‌కి అందుబాటులో ఉంది. థియేటర్‌కు వెళ్లలేకపోయిన వాళ్లు, ఇప్పుడు ఇంట్లోనే కూర్చొని మీ ఫ్యామిలీతో కలిసి చూసేందుకు అవకాశముంది. నవ్వులూ, భావాలు, ఆలోచనలు కలిపిన ఈ సినిమా తప్పకుండా మీ మన్ననలు పొందుతుందని భావిస్తున్నారు. ఈ గొప్ప అవకాశాన్ని యువ దర్శకుడికి కల్పించి ఆయన్ని ప్రోత్సహించిన ప్రముఖ నిర్మాత దిల్‌రాజుకు జిల్లా ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అభిలాష్‌రెడ్డి తెలిపారు. మీ ఆదరణ వల్లే, మన యువత ప్రతిభ ప్రపంచానికి కనిపించేలా మారుతోందని ఒక కల ఒక పల్లె ఒక అవకాశం అదే ఇప్పుడు. ఒక గుర్తింపు ఒక గర్వకారణం. నిజామాబాద్ వాసి అభిలాష్‌రెడ్డి మరెన్నో ఉన్నత సినిమాలు తీయాలని నగర పురప్రముఖులు అభిలాషిస్తున్నారు. జిల్లా వాసి అభిలాష్‌రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కూతురిని హత్యాచారం చేసిన కేసులో తండ్రికి 20 సంవత్సరాల జైలు శిక్ష..

### ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**ప్రజాపక్షం/సోన్ :** మండలంలోని గాంధీనగర్ గ్రామంలో 16.04.21 న తన ఇంట్లో పడుకొని ఉన్నటువంటి 6 సంవత్సరాల కూతురును తన తల్లి ఇంట్లో లేని సమయంలో నిందితుడు తన కూతురిపై హత్యాచారం చేసిన కేసులో గురువారం ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి కోర్ట్ నిర్మల్ జడ్జి శ్రీ వేణి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష 5,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్షర నుండి తప్పించుకొలేరని,ప్రజలు ఇలాంటి నేరాలకు పాల్పడకూడదని ఎస్పీ తెలిపారు.పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని అన్నారు.నిందితుడి శిక్ష పడడంతో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విశ్వాస్ రెడ్డి,ఐఓ ఆసిఫ్,డి.ఎస్.పి ఉపేంద్ర రెడ్డి,కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఏఎస్ఐ దల్లు సింగ్,భాస్కర్,ప్రభాకర్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## సాంకేతిక అంశాలపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** వానకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ నూతన సాంకేతిక అంశాలపై రైతులకు శాస్త్రవేత్తలతో అవగాహన కల్పించినట్లు మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం శెట్పల్లి గ్రామంతలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవో హరిష్ కుమార్ మాట్లాడుతూ.. మే 5వ తేది నుంచి జూన్ 13వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారన్నారు. నూతన సాంకేతిక అంశాలను అవగాహన కల్పించి అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాల రకాలపై శిక్షణతో పాటు యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగంపై అవగాహన కల్పించామన్నారు. అదేవిధంగా పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్వేత, విజయ్, ఏఈఓ మహేష్, గ్రామ రైతులు నరేందర్ పాల్గొన్నారు.

## నిర్మల్ మున్సిపల్ కార్యాలయంపై ఎసిబి దాడులు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంపై గురువారం అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో మున్సిపల్ కార్యాలయానికి చెందిన ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడటం కలకలం రేపింది.సీనియర్ అసిస్టెంట్ ఇంచార్జ్ ఆర్ఐ సంతోష్,ఔట్సోర్సింగ్ బిల్ కలెక్టర్ షోయబ్‌లు రూ.6,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నారు.నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో సంతోష్,షోయబ్‌లు లంచం తీసుకుంటున్నారనే పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులుఈ ఆకస్మిక దాడులు నిర్వహించారు.లంచం తీసుకుంటున్న సమయంలోనే అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు.ప్రస్తుతం ఏసీబీ అధికారులు వారిని విచారిస్తున్నారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ దాడులు,ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ పట్టుబడటం నిర్మల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై ఏసీబీ అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని,అరెస్టు చేయడం జరిగిందని,శుక్రవారం రోజున కరీంనగర్ కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

## ఎసిపి, ఎంవిఐలను కలిసిన నవనాథపురం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఇటీవలే నూతనంగా ఎన్నికైన నవనాథపురం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెమ్, కార్యదర్శి తమ్మి వినోద్‌ల ఆధ్వర్యంలో గురువారం ఆర్మూర్ ఏసిపి జె. వెంకటేశ్వర్ రెడ్డి, మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వివేకానంద రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసిపి, ఎంవిఐలు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు, పోలీసులు సమష్టి కృషి చేయాలని వారన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెమ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అమృతాల శ్రావణ్, కోశాధికారి లిక్కి శ్రావణ్, సలహాదారులు బి. మహేష్, షికారి శ్రీనివాస్ ఉన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు



కలెక్టర్ అభిలాష అభినవ్..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు.కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు విజయవంతంగా నిర్వహించామని,ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు,జిల్లాలో నిర్వర్తించబోతున్నామని చెప్పారు.గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపైదరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి,తహసిల్దార్ శ్రీనివాస్,రెవెన్యూ అధికారులు సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## కిరాణ దుకాణం ఏర్పాటుకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామానికి చెందిన రుద్రావత్ అలుకాబాయి కి కిరాణ దుకాణం ఏర్పాటు కొరకు వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా రూ. 50వేల చెక్కును గురువారం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాల గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ డెలిగేట్ గంగా శంకర్ చేతుల మీదుగా రుద్రావత్ అలకబాయికి అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ చీల శంకర్, తదితరులున్నారు.

## సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



**ప్రజాపక్షం/ఎడపల్లి :** సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఎడపల్లి బుదవారం స్థానిక కో అపరేటీవ్ సోసైటీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సంఘం రాబోయే రోజుల్లో నిర్వహించే కార్యకలాపాలపై పలు తీర్మానాలు చేశారు. ఈ సంఘంలో ప్రస్తుతం 50 మంది సభ్యులుగా చేరగా, వారిలో 20మంది జాన్కంపేట్ గ్రామానికి చెందిన సభ్యులున్నారు. మరికొంత మందికి సభ్యత్వం కల్పించేందుకు ఈ నెల 10వ తేది వరకు గడువు పొడిగించినట్లు సంఘ సభ్యులు తెలిపారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడానికి, అవగాహన కల్పించడానికి కరపత్రాలను ముద్రించి మండలం అంతటా పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కరపత్రాల ముద్రణ కోసం విరాళాలు సేకరించారు. ఇకపై ప్రతి నెల రెండవ ఆదివారం ఉదయం సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని, ఈ లోగా సంఘానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించుకోవాలని తీర్మానించారు.


ఈ సమావేశంలో అధ్యక్షులు పి.మల్కారెడ్డి, ప్రధాన కార్యదర్శి పెరిక రాజలింగంతో పాటు, కార్యవర్గ సభ్యులు ఎస్.గంగాధర్, కల శంకర్, కె.శంకర్ గౌడ్, సి.నారాయణ, సిహెచ్. గంగారెడ్డి, వి.సత్యనారాయణ స్వామి, జె.వెంకట రెడ్డి, కె.పండరినాథ్ రావు, కె.గంగారాం, జె.రాజేశం, ఎం.శివశంకర్, జహీరుద్దీన్, జె.బాలలింగం, మల్లాగౌడ్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.

## నందిపేట్‌లో రెవెన్యూ సదస్సు

**ప్రజాపక్షం/నందిపేట్ :** భూభారతి తమ సమస్యలు, వినతి పత్రాలు ఇవ్వడానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులోభాగంగా గురువారం నందిపేట్, షాపూర్ గ్రామాలలో సదస్సులు జరిగాయి. కానీ అధికారులు అంతగా పట్టించుకోవడం లేదు. నాంకేవాస్తేగా ఈ సదస్సులు జరుగుతున్నాయి. పలువురు ఆర్జీదారుల వద్ద పత్రాలు లేకపోవడంతో వెనుదిరిగి పోతున్నారు. పట్టా పాస్‌బుక్‌లో సమస్యలుంటే అధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

## ప్రభుత్వ నిబందనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలి

**ప్రజాపక్షం/బోధన్ :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మొయినోద్దీన్, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డిలు అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని 22వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ అనంతరం వారు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శరికాంత్ చారి, చిత్రాల ప్రమోద్, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్, రామరాజు, రాములు, స్వామి పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆర్మూర్ పోలీసు స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిని వారికి కౌన్సిలింగ్ చేసి కోర్టు ఎదుట హాజరు పరిచినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. హాజరు పరిచిన వారిలో అంకాపూర్‌కు చెందిన పాపయ్య, పెర్కిట్‌కు చెందిన లింగంపల్లి కిషోర్, ఇద్దరికి రెండురోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఆర్మూర్ సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ గట్టు గంగాధర్ పేర్కొన్నారు.

## వరి నాట్లు ప్రారంభించిన రైతన్నలు



**ప్రజాపక్షం/ఎడపల్లి :** రబీ వరి పంట నూర్పిడి ముగియగానే రైతులు ఖరీఫ్ పంటలు వేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో గత నెల రోజుల క్రితం నుంచే నారు సిద్ధం చేసుకున్నారు రైతులు. ఎడపల్లి మండలంలో ఖరీఫ్ పంటలు వేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. బావుల వద్ద రైతులు వరి నారు మళ్లను సిద్ధం చేసి ఉంచుకొని రైతులు విత్తనాలు వేశారు. నారు పెరిగి పెద్దవుతున్న తరుణంలో బోరుబావుల వద్ద సిద్ధం చేసుకున్న పంట పొలాల్లో వరినాట్లు వేయడం ప్రారంభించారు. యూపీ, బీహార్, బెంగాల్ నుంచి వచ్చిన సుమారు వంద మంది కూలీలు ఎడపల్లి మండలంలోని మంగల్‌పహాడ్, బాపు నగర్ తదితర గ్రామ శివారులో నాట్లు వేయడం ప్రారంభించారు. వరినాట్లకు ఎకరాకు రూ.3800చొప్పున కూలీ చెల్లిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.


## పర్యావరణంపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/బోధన్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ని మండల కేంద్రంలో వర్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మండలంలోని పంచాయతీ కార్యాలయం నుంచి సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, నాయకులు గోపాల్, ప్రశాంత్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలకు మరింత ప్రాధాన్యత

**ప్రజాపక్షం / నందిపేట్ :** రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్ నుంచి ఉద్యానపంటలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించనుండడంతో సాగు విస్తీర్ణం పెంచనుంది. కేంద్ర ప్రభుత్వ సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ కింద 145 కోట్ల వ్యయం చేసే ఈ కార్యక్రమానికి తన వాటాగా 60 శాతం నిధులు అంటే 87 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా 58 కోట్ల రూపాయలు ఖర్చుచేయనున్నారు. ఈ వానాకాలంలో రాష్ట్రంలో 9818 హెక్టార్లలో సాగు లక్ష్యంగా నిర్ణయించారు. కూరగాయలు, పూలతోటలు సాగుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ద్వార రైతుల ఆదాయ మార్గాలు పెంచేందుకు ఈ పథకాన్ని రూపొందించారు. ఉద్యానవన శాఖ బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనుంది. ఎస్‌సి, ఎస్‌టిలకు వంద శాతం, బిసిలకు 90 శాతం, చిన్న సన్నకారు రైతులకు 75 శాతం రాయితీతో పరికరాలు అందిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్ రూ. 64 వేల 800, బొప్పాయి, సీతాఫలంకు రూ. 7200, నిమ్మ, మామిడికి రూ. 19 వేల 200, పూలు, ఉల్లి పంటలకు రూ. 8100 రాయితీ ఇస్తారు. పవర్ టిల్లర్‌కు 80 వేలు, పవర్ వీడర్‌కు 60 వేలు, బుష్ కట్టర్‌కు 20 వేలు స్ప్రేయర్లు వంటి పనిముట్లకు రాయితీ ఇస్తారు. ఈ మేరకు జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు గ్రామాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం రైతుల ఆదాయం పెంచేందుకు కృషి చేస్తుంది.

## జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఈ ఏడాది నుండే తరగతి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఆయా జిల్లాలకు కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రస్తుత (2025/26) విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సూచించారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నర్సింహారెడ్డితో కలిసి గురుఆవరం ఆమె ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయాలకు శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణాల కోసం అనుకూలమైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన జిల్లాలో నవోదయ విద్యాలయాల భవన నిర్మాణాలకు చొరవ చూపాలన్నారు. చిన్నచిన్న మరమ్మతులు, ఫర్నిచర్ వంటి వాటి కోసం ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జిల్లా విద్యాధికారి పి.అశోక్, పంచాయతీరాజ్ శంకర్ పాల్గొన్నారు.

# ఏరాజ్‌పల్లిలో ధర్మశాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామ మహాలక్ష్మీ మందిరం ఆవరణలో సంజీవ రెడ్డి వారి కుటుంబ సభ్యులు రూ. 2.50లక్షలతో ధర్మశాల నిర్మాణానికి గురువారం గ్రామ పెద్దలతో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కీ.శే. చిన్నోల్ల లింగమ్మగిర్ద నర్సారెడ్డి జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ ప్రమీల సొంత నిధులతో ధర్మశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు సంజీవ రెడ్డిని అభినందించారు. ప్రమీల మాజీ సర్పంచ్‌గా ఉన్న సమయంలో మహాలక్ష్మీ మందిర పునః నిర్మాణం కోసం రూ. 3లక్షలు ఖర్చు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, ఎంఈఓ నాగయ్య, గ్రామ పెద్దలు కె.సాయిలు, మహారాజ్ గంగారాం, పంచాయతీ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం



**ప్రజాపక్షం/ఎడపల్లి :** భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతుందని ఇన్‌ఛార్జి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. గురువారం ఎడపల్లి మండలంలోని బ్రహ్మణ పల్లి గ్రామంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను తహసీల్దార్ దత్తాత్రి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ ధరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 16 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. బ్రహ్మణపల్లిలో గురువారం 16దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, మూడు రోజుల్లో 59దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో డిటి అనూష, ఆర్ఐ జయప్రకాష్, సెక్రెటరీ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గతానికి భిన్నంగా కాలనీల అభివృద్ధి..

**ప్రజాపక్షం/హుజూరాబాద్ :** హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అధికారులతో మాట్లాడి సమగ్ర ప్రణాళిక, కార్యాచరణ రూపొందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని బుడగ జంగాల కాలనీని ఆయన సందర్శించారు. కాలనీ సమస్యల పట్ల గతంలో కాలనీవాసులు వినతులు ఇవ్వగా ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్న ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని కొన్ని ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కారం చూపిస్తున్నామని, రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మండల నాయకులు, హనుమాన్ దేవస్థాన చైర్మెన్, డైరెక్టర్లు, మహిళా నాయకురాళ్ళు ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్, సేవాదళ్, నాయకులు పాల్గొన్నారు.

### ప్రమాదస్థలాన్ని పరిశీలించిన ప్రణవ్



వరంగల్‌కరీంనగర్ రహదరిలోని తుమ్మనపల్లి బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాద పరిస్థితిని పరిశీలించారు ప్రణవ్. ప్రమాదానికి గల కారణాలను స్థానిక సీఐ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులనుకోరారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/బోధన్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్ అన్నారు. బోధన్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో బోధన్ తహసీల్దార్ విఠల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో గంగా శంకర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సదస్సులలో భూ సమస్యల పరిష్కారానికి అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వర్ రావు, శరత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇథనాల్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మండల పరిధిలోని గుగ్గిళ్ళ,పోతారం గ్రామాల శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ నిర్మాణ పనులను రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడారు మండలంలో చేపడుతున్న ఇథనాల్ కంపెనీ నుండి వెలువడే విష వాయువులతో భూసారం దెబ్బతిని వాతవరణం కాలుష్యం అవుతుందని అన్నారు.రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇథనాల్ కంపెనీ రద్దుకై ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నారని పోరాట ఫలితంగా నిర్మల్ జిల్లాలోని దిలావర్పూర్‌లో ఇథనాల్ కంపెనీ రద్దయిందని అన్నారు.అదేవిధంగా జోగులాంబా గద్వాల,నల్లగొండ జిల్లాల్లో కంపెనీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నారని అవి విజయవంతం అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఈ పోరాట స్ఫూర్తితో స్థానిక మండలంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసేందుకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు,ఆయా పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు ఉద్యమంలో పాల్గొనేందుకు కలిసి రావాలని సిపిఎం పక్షాన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఎల్లయ్య,బొమ్మిడి సాయి కృష్ణ,బోనగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు యూరియా వాడకాన్ని తగ్గించాలి

**ప్రజాపక్షం/కొండపాక :** పంటలకు యూరియా వాడకాన్ని తగ్గించి అవసరం మేరకు నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు శ్వేత, సతీష్‌లు రైతులకు సూచించారు.కొండపాక మండలం దుద్దెడ రైతు వేదికలో వ్యవసాయ పరిశోధన సంస్థ వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు రైతు ముంగిట శాస్త్ర వేత్తలు అన్న కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వ్యవసాయశాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు.పచ్చి రొట్ట ఎరువుల ప్రాధాన్యం, ఎరువుల, పురుగు మందుల రసీదు భద్రపరచుకోవడం, పంట మార్పిడి ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు.వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే అవసరమైన పరిజ్ఞానాన్ని ప్రత్యామ్నాయ పంటల వివరాలను, చెట్ల పెంపకం లాంటి అంశాలపై అవగాహన కల్పించారు.

వ్యవసాయశాఖ అధికారి శివరామకృష్ణ మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు జనుము, జీలుగా విత్తన లభ్యత వ్యవసాయశాఖ అందించే సబ్సిడీలను వివరించారు. మండల ఆర్టికల్చర్ అధికారి కౌసల్య కూరగాయల పండ్లతోటల సాగు దానిలో మెలుకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పరశురాం పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.